జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, జనవరి 23, 2025 పేజీలు: 5

## ఇందిరా మహిళ శక్తి
# సంబరాలు

స్వయం సహాయక చెక్కుల పంపిణీ
పట్టణ అభివృద్ధికి 536 కోట్లు
అక్షరమే ఆయుధం గ్రంథాలయమే దేవాలయం
ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం
సి ఎస్ ఆర్ నిధులతో గ్రంథాలయం లైబ్రరీని ప్రారంభించిన
తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం
సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


4లో

## మున్సిపల్ ఎన్నికలకు
# పకడ్బందీ ఏర్పాట్లు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం : కలెక్టర్ విజయేందిర బోయి


4లో

## రంగాపూర్ ఉర్సులో
# ఇష్టారాజ్యం..?

- అనధికారకంగా టెండర్లు
- ఒక్క టెంకాయ 100- 150 రూపాయలు వసూల్
- పట్టించుకోని పంచాయతీరాజ్ శాఖ అధికారులు
- భక్తుల నుంచి సర్వత్ర విమర్శలు


4లో

## లే అవుట్లలో మౌలిక వసతులు
# నిబంధనల మేరకు కల్పించాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జనవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)** :లే అవుట్ల అభివృద్ధి ప్రభుత్వ నిబంధనల మేరకు జరుగేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం గద్వాల్ మున్సిపల్ పరిధిలోని వెంకంపేట శివారు లోని సర్వే నంబర్ 20 లో లేఅవుట్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లే అవుట్?కు సంబంధించిన మ్యాపులను పరిశీలించి,రోడ్డు కనెక్టివిటీ,నీటి వనరులు,బఫర్ జోన్ తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ల్యాండ్ డెవలప్?మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని

-మిగతా 2లో..

# ఇందిరా మహిళ శక్తి సంబరాలు

కొల్లాపూర్ జనవరి 22 ప్రజా జ్యోతి

పట్టణ కేంద్రంలో గ్రంథాలయం ప్రజలకు యువతకు జ్ఞానానికి నిలువెత్తు రూపం అని సమాజాన్ని సత్కరించే కధునిక దేవాలయం అని యువత ప్రజలు భావించాలి గ్రంథాలయములో ప్రతిరోజు పుస్తకాలు వాటిలో వ్యక్తుల ఆలోచన విధానం గుణాలను సమాజ హితం గా ఉంటాయని ప్రతి రోజు ప్రతి మనిషి గ్రంథాలయానికి వెళ్లి చదివితే ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం మేధావులు అవుతారని మాట్లాడారు. జిల్లాలో లేని విధంగా ఇక్కడ గ్రంథాలయం ఉంది అని యువకుల టెక్నాలజీతో కూడిన డిజిటల్ గ్రంథాలయాన్ని సి ఎస్ ఆర్ నిధులతో ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి, మాట్లాడుతూ. ప్రతినిత్యం గ్రంథాలయానికి వెళ్లి పాఠ్యపుస్తకాలు తిరిగేసి అందులో రాసిన మేధావుల జ్ఞానాన్ని తెలుసుకుంటే ప్రతి ఒక్కరు సమాజంలో జ్ఞానవంతులవుతారు అప్పుడే ఈ సొసైటీ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగు చూసిన అనుభూతి కలుగుతుంది. అబ్దుల్ కలాం లాంటి మేధావులు కూడా ఇలా పుస్తకాలు చదివి అందులో ఉన్న సారాంశాలు తెలుసుకొని నేడు ప్రపంచానికే చీ2కటిలో ఉన్న సమాజాన్ని వెలుతురులోకి తీసుకువచ్చిన మేధావుల గురించి ఈ పుస్తకాలలో ఉంటుందని వివరించారు, ప్రతిరోజు నిత్యం దినపత్రికను చదువుతాము అదేవిధంగా గ్రంథాలయానికి వచ్చి మేధావులు రాసిన పుస్తకాలను చదివితే కూడా మనకు మరింత జ్ఞానబోధ కలుగుతుందని మంత్రి జూపల్లి మాట్లాడారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ

ఇప్పుడు ఉన్న యువతరం చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా ఇలాంటి పుస్తకాలను ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి చదివితే వారికి మనిషి శుభ్రత పరిజ్ఞానం వదిలి సొసైటీ వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేయాలని యువతలకు సూచనలు ఇచ్చారు. ప్రతి కుటుంబంలో విద్యార్థులను క్రమశిక్షణ దారిలో పెట్టడం తల్లిదండ్రుల బాధ్యత మైనర్ వయసులో పిల్లలకు చేతులకు బైకులు ఇచ్చి సమాజంలో తిరగమని చెప్పేది తల్లిదండ్రులే పిల్లలు రోడ్డుమీద వెళ్లేటప్పుడు అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు దానికి బాధ్యత ఎవరు కుటుంబంలో తల్లిదండ్రులే బాధ్యులవుతారు అని వేదికపై నుండి జిల్లా కలెక్టర్ మాట్లాడారు కుటుంబంలో పిల్లవాడు చెడిపోతుంటే బాధ్యత వహించేది తల్లిదండ్రులే మరల బడిలో చెడిపోతే బాధ్యత గురువులది వీళ్ళిద్దరికీ విద్యార్థిని పైన సరైన మార్గంలో నడిపే బాధ్యత ఉంటుంది,

అనంతరం అక్కడి నుండి

పట్టణ కేంద్రంలో రాజా గారి బంగ్లా దగ్గర పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మోప్మా ఇందిరా మహిళా శక్తి సంబరాలు స్వయం సహాయక చెక్కుల పంపిణీ స్టేజి పైన ఉన్న తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలు సమర్పించి జ్యోతిని వెలిగించి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి మంత్రిజూపల్లి కృష్ణారావు. మాట్లాడుతూ.గ్రామాలలో యువత మద్యపానానికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులే చేతులారా నాశనం చేసుకుంటున్నారని సభా వేదికపై నుండి మాట్లాడిన మంత్రి జూపల్లి, మద్యపానానికి సిగరెట్ పాన్ పరాకు గుట్కా ఇలాంటివి ప్రాణానికి హానికరం కాబట్టి ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలపై బాధ్యత వహించాలి ఎందుకంటే నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థుల చదువుతూనే వాళ్ళ తలరాతలను మార్చుకునే ఆయుధం చదువు చదువుతూనే భవిష్యత్తు ఉంటుంది, చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా కుటుంబంలో తల్లిదండ్రులు ప్రతి ఒక్క పిల్లవానిపైన బాధ్యత తీసుకోవాలి అనంతరం విద్యార్థులు 18 సంవత్సరాలు చదువు పూర్తి చేస్తే ఆ లోపల డాక్టరు లాయరు లేక ఇంజనీర్లు ఐపీఎస్ ఐఏఎస్ ఉద్యోగాలు సాధించే అవకాశాలు ఉన్నాయి నేటి సమాజానికి యువతరం ఆదర్శంగా నిలవాలి కానీ ఎప్పుడూ ఉన్న యువత ఇలాంటి చెడు యసనాలకు బానిసగా మారుతున్నారు వాటికి దూరంగా ఉంటే మంచి ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉంటుంది సమాజంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సభా వేదికపై నుండి మంత్రి జూపల్లి మాట్లాడారు. మహిళలకు కుటుంబ జీవన ఆధారానికి బ్యాంకు లోను సౌకర్యాలు చెక్కు పూర్వకంలో మంత్రి జూపల్లి వేదికపై నుండి సమర్పించారు అదేవిధంగా మానవసేవే మాధవసేవ విధముగా సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి మన తలరాతలు మనమే మార్చుకునే విధంగా నిర్ణయాలు తీసుకొని సమాజంలో తలెత్తుకునే విధంగా ఉండాలని మహిళలకు సూచనలు. ఆరోగ్యమే మహాభాగ్యం నాకు 70 సంవత్సరాలు ఉన్న ఇప్పటికీ నేను సమయం దొరికింది అంటే ఉరుకులు పరుగులు ఆరోగ్యం కొరకు చేస్తాను మీరు కూడా పల్లెల్లో బావుల కాడ ఈతలు కొట్టడం చెరువులో ఈతలు కొట్టడం ఆరోగ్యానికి చాలా అవసరం అప్పుడే మన లోపల హుషారుగా మనసు పరుగులు పెడుతుంది. పల్లెల్లో మహిళలు చదువులు కచ్చితంగా నేర్చుకోవాలి ఎందుకంటే ప్రతి కుటుంబంలో చదువుకునే విద్యార్థులు ఉంటారు విద్యార్థులు తల్లిదండ్రులకు చదువు నేర్పించే బాధ్యత వహించాలి అప్పుడే సమాజము సొసైటీ బాగుంటుంది, కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు నన్ను గెలిపించినందుకు మీకు ఈ వేదిక నుండి శిరసా వంచి శతకోటి వందనాలు సమర్పించుకుంటున్నాను. నన్ను మీరు గెలిపించి రెండు

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

మహబూబ్?నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్?నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్?నగర్ నగరపాలక సంస్థతో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని గురువారం ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్?నగర్, గద్వాల, వనపర్తి, నాగర్?కర్నూలు, నారాయణపేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్?కు వివరించారు. ఓటర్ జాబితాలు, పోలింగ్ కేంద్రాల జాబితాలను మ్యాపింగ్ చేసి ప్రచురించామని, వాటి వివరాలను ఇప్పటికే టీ పోల్?లో నమోదు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలపై ఒక రౌండ్ పరిశీలన పూర్తయిందని చెప్పారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను గుర్తించామని, పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్స్?లు సిద్ధంగా ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల్లో వెబ్?కాస్టింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు కోసం పాలమూరు యూనివర్సిటీలోని భవనాలను పరిశీలించినట్లు చెప్పారు. జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్?ఎస్?టీ బృందాలకు మేజిస్టీరియల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ఈ సమీక్షలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్?లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్లలో మౌలిక వసతులు నిబంధనల మేరకు కల్పించాలి

సూచించారు.అంతర్గత రహదారులు,నీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థలను నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు.బఫర్ జోన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.అనంతరం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 494 లేఅవుట్?ను పరిశీలించిన కలెక్టర్,లే అవుట్?లో నీటి కనెక్షన్,స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.తదనంతరం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని పరిమాల శివారులోని సర్వే నంబర్ 1028 లో లేఅవుట్?ను పరిశీలించిన కలెక్టర్,నీటి వనరులు,విద్యుత్,డ్రెయినేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఓపెన్ స్పేస్?లను పచ్చదనంతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్,టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న,తహసీల్దార్ మల్లికార్జున్,ఎ.ఈ లు,తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ ఉర్సులో ఇష్టారాజ్యం..?

నాగర్ కర్నూల్ జనవరి 22( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో వెలిసిన, సయ్యద్ నిరంజన్ షావలి దర్గా ఉర్సు నేపథ్యంలో.. ముత వల్లీ హక్కులు తమకే దక్కాలని హైకోర్టులో పిటిషన్ వేయడం ద్వారా గత రెండు సంవత్సరాల నుంచి అధికారికంగా టెండర్ల ప్రక్రియ నిలిపి చేయడం జరిగింది. ఈ గందోత్సవంలో ఉర్సు సందర్భంగా కొంతమంది సిండికేట్గా వ్యవహరించి అనాధికారికంగా టెండర్లు వేసి, గ్రామపంచాయతీ సెక్రటరీలతో సంబంధం లేకుండా ఇష్టాను రాజ్యాంగ అనాధికారికంగా టెండర్లు వేసి టెంకాయల వేలం 9 లక్షల కైవాసం చేసుకున్నామని దాటావేత ధోరణి అవలంబిస్తూ, రంగాపూర్ నిరంజన్ షావలి గంధోత్సవం సందర్భంగా ఇష్టానుసారంగా వచ్చిన భక్తులకు టెంకాయ కోనలేని స్థితిలో ఏకంగా 100 రూపాయలు నుంచి 150 పెంచి, భక్తుల నడ్డి విరుస్తు సొమ్ము చేసుకుంటున్న సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న శైలి, ఎన్నో అనుమానాలను సైతం రేకిత్తిస్తున్నాయి ఇదిలా ఉండగా రంగాపూర్ జాతరలో ఎన్నడూ లేని విధంగా టెంకాయలతో పాటు షాపులలో ఇష్టానుసారంగా తై బజార్ రూపంలో పైసా వసూలు చేస్తున్నారని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తుల నుండి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి.

మౌలిక వసతుల కల్పన ఎక్కడ..?

రంగాపూర్ గ్రామంలో వెలిసిన సయ్యద్ నిరంజన్ షావలి దర్గా భక్తులకు కొల్చినాకొద్ది కొంగుబంగారంగా నామకరణం ఉంది. ఈనెల 17వ తేదీ



నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు ఉమ్మడి జిల్లా పాలమూరు నుంచి కాకుండా పొరుగు రాష్ట్రా లైన ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి.. నిరంజన్ షావలి దర్గాలో మొక్కుబడి రూపంలో కొంతమంది భక్తులు చాదర్ సమర్పించగా మరి కొంతమంది భక్తులు భక్తిశ్రద్ధలతో కందూర్లు చేసి నైవేద్యం సమర్పిస్తారు. ఉత్సవాల్లో భాగంగా.. భక్తులకు మౌలిక వసతుల కల్పనలు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఆడపడుచులకు టెంపర్ వారి టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అదేవిధంగా టెంకాయల అధిక రేట్లను నియంత్రించాలని భక్తులు ప్రశ్నిస్తున్నారు..? సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చాలీచాలని డబ్బులతో ఉత్సవాలకు వచ్చిన నేపథ్యంలో ఈ విధంగా డబ్బులు దోపిడీ చేస్తే..? సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని తద్వారా సంబంధించిన అధికారులు గానీ పాలకులు స్పందించి చర్యలు



చేపట్టాలని భక్తులు కోరారు

### మతసామరస్యానికి ప్రతికగా నల్లమల్ల ప్రాంతం

నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో వెలసిన రెండు పుణ్యక్షేత్రాలైన ఉమామహేశ్వర క్షేత్రం మరియు సయ్యద్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాల సందర్భంగా భక్తులు కులమతాలకు అతీతంగా. రెండు పుణ్యక్షేత్రాల బ్రహ్మోత్సవాల సందర్భంగా.. సందర్శించి, తమ మొక్కుబడులను భక్తులు తీర్చుకుంటూ, నల్లమల్ల ప్రాంతంలోని అన్ని కులాల వర్గాల వారి జీవన శైలి విధానం ఎందరికో ఆదర్శనీయం

# సోలాపూర్ నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర

## -పాదయాత్ర యొక్క కరపత్రంను వెంకటాపురం సర్పంచ్ ఆధ్వర్యంలో విడుదల



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 22:**
భక్తుల పాదయాత్ర యొక్క కరపత్రమును విడుదల ముందుగా స్వామీజీ సిద్ధి రామయ్య కు పూలమాలతో కే. శకుంతల చిన్న భీమన్న సన్మానించడం జరిగింది. అనంతరం సిద్ధి రామయ్య కూడా గ్రామ సర్పంచ్ నీ సన్మానించడం జరిగింది. జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఐజ మండలం వెంకటాపూర్ స్టేజి గ్రామంలో గ్రామ సర్పంచ్ కె.శకుంతల చిన్న భీమన్న



ఆధ్వర్యంలో గురువారం రోజున స్వామీజీ సిద్ధిరామయ్య పాదయాత్ర యొక్క కరపత్రం విడుదల చేసిన అనంతరం స్వామీజీ మాట్లాడుతూ.. ఈ కరపత్రం విడుదల చేయడం గల ముఖ్య ప్రధానమైన కారణం ఏమిటి అంటే కర్ణాటక నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 18 తారీకు నుండి మార్చి 19 తారీఖు వరకు వేలాది భక్తులు పాదయాత్రగా శ్రీశైలంకు వెళ్లడం జరుగుతుంది. అయితే మార్చి 9 వ తారీఖున సోమవారం రోజున వెంకటాపురం స్టేజి దగ్గర భక్తులంతా విశ్రాంతి తీసుకోవడం జరుగుతుంది భక్తులకు కావాల్సినటువంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలి అని గ్రామ సర్పంచ్ కె.శకుంతల చిన్న భీముని కోరడం జరిగింది గ్రామ సర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని విధాలుగా భక్తులకు ఏర్పాట్లు చేస్తామని స్వామీజీకి తెలపడం జరిగింది

# 30వ డివిజన్‌లో కాంగ్రెస్ నేత ఎం.ఏ. జబ్బార్ బీఆర్ఎస్‌లో చేరికతో మున్సిపల్ పోరులో మరింత ఉత్కంఠ

**మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్?లో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. ఈ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడు ఎం.ఏ. జబ్బార్ కీలక రాజకీయ నిర్ణయం తీసుకుంటూ గురు వారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో అధికార బీఆర?స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ జబ్బార్?కు పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర?స్?కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జబ్బార్ చేరికతో 30వ డివిజన్?లో బీఆర?స్ పార్టీ బలం మరింత పెరిగిందని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.
ఈ సందర్భంగా ఎం.ఏ. జబ్బార్ మాట్లాడుతూ, మహబూబ్?నగర్ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో బీఆర?స్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో పనిచేయడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 30వ డివిజన్ బీసీ మహిళా రిజర్వేషన్ కిందకు రావడంతో, బీఆర?స్ నుంచి తమ కుటుంబ సభ్యులకు టికెట్ సాధించేందుకు ఎం.ఏ. జబ్బార్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం నుంచి సానుకూల



స్పందన వస్తే ఆయన కుటుంబ సభ్యులకు టికెట్ లభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. జబ్బార్ పార్టీ మారడంతో కాంగ్రెస్ పార్టీలో కలవరం నెలకొనగా, బీఆర?స్ పార్టీలో ఉత్సాహం పెరిగింది. ఈ పరిణామాలు 30వ డివిజన్?లో రాబోయే మున్సిపల్ ఎన్నికలను మరింత ఆసక్తికరంగా మారాస్తున్నాయి.

# పేరూరు జడ్.పి.హెచ్.ఎస్‌కు 75 ఏళ్ల విద్యా వైభవం

### వజ్రోత్సవాల దిశగా అడుగులు
### ఈనెల 25న మూడవ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం

కౌకుంట్ల, జనవరి 22, ప్రజా జ్యోతి
కౌకుంట్ల మండలం పేరూరు గ్రామంలోని జడ్పీహెచ?స్ పాఠశాల 1950 జూన్?లో స్థాపితమై, 2026 ఏప్రిల్ నాటికి 75 ఏళ్ల సుదీర్ఘమైన, గౌరవప్రదమైన విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నేపథ్యంలో వజ్రోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఘనంగా సన్నాహాలు కొనసాగుతున్నాయి. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులను విద్యతో పాటు విలువలతో తీర్చిదిద్దిన ఈ పాఠశాల గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతంలో విద్యా దీపాన్ని వెలిగించిన ఈ విద్యాలయం అనేక రంగాల్లో ప్రతిభావంతులను సమాజానికి అందించిన ఘన చరిత్రను కలిగి ఉంది. ఈ సువర్ణ అధ్యాయాన్ని స్మరించుకుంటూ పూర్వ విద్యార్థుల సహకారంతో భారీ స్థాయిలో సమ్మేళనం నిర్వహించేందుకు కమిటీ చర్యలు వేగవంతం చేసింది. ఈ క్రమంలో సమ్మేళన ఏర్పాట్లపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు మూడవ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం ఈ నెల 25వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో జరగనుంది. సమ్మేళన కార్యాచరణ, ఆర్థిక వనరుల సమీకరణ, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం, కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 75 ఏళ్ల విద్యా సేవలకు గుర్తుగా జరగనున్న ఈ వజ్రోత్సవ సమ్మేళనం పాఠశాల చరిత్రలో మరో చిరస్థాయీ మైలురాయిగా నిలవనుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.



# హోంగార్డ్ కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులను అందజేసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్




**నాగర్ కర్నూల్ : జనవరి 22ప్రజా జ్యోతి**
గత సంవత్సరం పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఆదిరాల గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డ్ వెంకటస్వామి (హెచ్ జి నెంబర్ 940) కు యాక్సిస్ బ్యాంకులో శాలరీ ఎకౌంటు ఉన్నందుకుగాను భార్య చెన్నమ్మకు 30 లక్షల రూపాయల చెక్కు యాక్సిస్ బ్యాంక్‌మేనేజర్ అనిల్ కుమార్ ద్వారా జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ సమక్షంలో అందించారు. అదేవిదంగా వారి పిల్లల చదువులకొరకు ఇద్దరు కూతుళ్లకు నాలుగు లక్షల రూపాయలు, మొత్తం 38 లక్షల రూపాయలను వెంకటస్వామి కుటుంబసభ్యులకు అందిజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, ఏవోకృష్ణయ్య, బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, ఆర? రాఘవరావు ఆర?స? గౌస్ పాషా, ఏ.ఆర్.హెచ్.సి వెంకట రాములు, హోంగార్డ్ సంఘం అధ్యక్షుడు జమ్ములు, సెక్రటరీ వెంకటేష్, హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుట్టలను త్రవ్వేస్తే కఠిన చర్యలు

## తహసీల్దార్ ఏ. రంగారావు.




**మునిపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ భూములను ఆక్రమిం చిన, ప్రభుత్వ గుట్టలను త్రవ్వేస్తే కఠిన చర్యలు ఉంటాయని మునిపల్లి తహసీల్దార్ ఏ.రంగారావు హెచ్చ రించారు. ప్రభుత్వ గుట్టలను నిరంత రంగా త్రవ్వేస్తూ మట్టి , మొం ˇము, తరలిస్తున్న అంశాలపైన ప్రజాజ్యోతి వివరణ కోరగా అలాంటివి తమ దృష్టికి రాలేవని ,మైనింగ్ అనుమతులు ఉన్న గుట్టల్లో తప్పా, ఇతర ప్రభుత్వ గుట్టలను, భూములను ఆక్రమి ంచిన, త్రవ్వేసినవారిపైన రెవెన్యూ, వాల్ట ,తదితర చట్టాల ఆధారంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రజలకు సంస్థపరమైన సేవలను పారదర్శకంగా అందిస్తానని చెప్పారు. పఠాన్ చేరు మండలము నుంచి మునిపల్లి మండలానికి బదిలీపైన వచ్చిన ఆయన మాట్లాడుతూ తనకున్న అధికారము పరిదిలో ప్రజలకు రెవెన్యూ సేవలను అందిస్తామని అన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

- **మృతి చెందిన వాచర్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేసియా చెక్కు అందజేత**
- **ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటాం**

**నాగర్ కర్నూల్ జనవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
విధి నిర్వహణలో భాగంగా మృతి చెందిన ఫారెస్ట్ వాచర్ దాసరి శ్రీనివాసులు కుటుంబాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్రతో కలిసి మాచారం గ్రామంలోని మృతుని ఇంటి వద్ద సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రభుత్వపరంగా పది లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఫారెస్ట్ లో జంతువుల గణన చేపట్టుతుండగా ఆకస్మికంగా హార్ట్ స్ట్రోక్ రావడంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా ఆ కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే వంశీకృష్ణ భరోసా కల్పించారు. పరామర్శించిన కార్యక్రమంలో డీఎఫ? రేవంత్ చంద్ర, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు రేణయ్య కుటుంబ సభ్యులతో పాటు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు



# జ్ఞాన సరస్వతి దేవాలయంలో వైభవంగా చండీ హోమం

**నాగర్ కర్నూల్ : 22 జనవరి ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ,వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ,రోజు గురువారం దేవాలయంలో మహా చండీ హోమం,దత్తాత్రేయ హోమాలను వేదమూర్తులైన బ్రాహ్మణులచే నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.వేద పండితులు పట్నం సురేష్ శర్మ అర్చక బృందంతో గురువారం ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో మహాచండిహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆకారపు విశ్వనాథం,ప్రభావతి, లగిశెట్టి జగదీశ్వరయ్య వరలక్ష్మి దంపతులతో పాటు 21మంది దంపతులతో మహా హోమాన్ని నిర్వహించారు.చండి అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని,చండీ హోమం చేయడంతో వారికుటుంబాలకు శత్రువినాశనం,సర్వ అభిష్టాల ప్రాప్తి,అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్థాయని అన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్,పవన్ శర్మ,గోపాల్ శర్మ గణపతి పూజ,నవగ్రహ పూజతోపాటు,చిన్నారులకు అక్షరా భ్యాసాలునిర్వహించారు.పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన,లింగాష్టకం పఠనంచేసి అమ్మవారికి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరంవేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదం,అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ,రోజు మాఘమాసం వసంత పంచమి శుక్రవారంతెల్లవారుజామున అభిషేకాలు,చిన్నారులకుఅక్షరభ్యాసం,అన్నప్రాస కార్యక్రమాలంటాయనిఅన్నారు.అక్షరాభ్యాసాలు పూజలు చేసేవారు మొబైల్



నం.9441303182 - 9949031319 లో సంప్రదించాలనితెలిపారు.ఈకార్యక్రమలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఎలిమేఈశ్వరయ్య, కమిటీ సభ్యులు వలిశెట్టి లక్ష్మి శేఖర్ ఇందుమతి, పాండురంగయ్య,బాలస్వామి,నారాయణ రెడ్డి, శారదమ్మ,శివశంకర్,ఈశ్వర్ రెడ్డి,రవికుమార్,భూపాల్ రెడ్డి,శివకుమార్,నవీన్ కుమార్,భక్తులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పట్టణంలో తూనికల శాఖ మెరుపు దాడులు

## -మూతపడ్డ దుకాణాలు



**నాగర్ కర్నూల్: జనవరి 22 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నల్గొండ జిల్లాకుచెందిన తూనిక కొలతలశాఖ ప్రత్యేకాధికారులుగురువారం ఆకస్మికంగా ధాడులు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టి నిబంధనలకువిరుద్ధంగా ఉన్న తూనికలను,పలు వస్తువులను స్వాధీనంచేసుకున్నారు.వినియోగదారులను తక్కువ కొలతలతో మోసం చేస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరిచినట్లు సమాచారం.

# విద్యార్థులందరు స్పెషల్ క్లాస్‌లకు రావాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మల్లిక

**మునిపల్లి జనవరి 22(ప్రజాజ్యోతి):**

విద్యార్థిని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు రావాలని మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక విద్యార్థులకు ఆదేశించారు.మండల కేంద్రం లో గల మెడల్ స్కూల్ ను గురువారం రోజున ప్రజాజ్యోతి సందర్శించగా వారు మాట్లాడుతూ,సంగారెడ్డి జిల్లా విద్యాధికారి,అడిషనల్ డైరెక్టర్ ,ఆదేశానుసారం 10వ,తరగతి,ఇంటర్ మీడియెట్ విద్యార్థులకు ఉదయం పూట 8గంటలనుండి,సాయంత్రం 5 గంటలవరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠ శాలలో బై పి సి, సీ ఇ సి,యం పీ సి ,ఒకేషనల్,కోర్సులు చదువుతున్న విద్యార్థులు వున్నారని వివరించారు.పాఠశాలలో పీ జీ టీ టీచర్లు 13 మంది,6వ,తరగతి నుండి 8 వ,తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు 4 గురు,హెచ్ బీ టి ఉపాధ్యాయులు 2 ,ఒకేషనల్ ట్రైనర్స్ ,2,ఉపాధ్యాయులుండగా, ఫిజికల్ డైరెక్టర్ 1, 751,మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. పాఠ శాలలో అందరూ ఉపాధ్యాయులు అర్హత అనుభవం,అంకిత భావంతో కూడిన ఉపాధ్యాయులున్నారని వివరించారు.విద్యార్థులు శ్రద్ధగా,రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చి చదువుకోవాలని పిలుపునిచ్చారు.సమయానికి పాఠశాలకు రావాలని,విద్యార్థి దశనుండీ కష్టపడి చదువు కోవాలని సూచించారు.తల్లి



దండ్రులు పిల్లలను రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలని,విద్యార్థులభవిష్యత్తు పైన బాధ్యత వహించాలని కోరుతున్నారు.రాబోయే వార్షిక పరీక్షల సమయము దగ్గరలోనే ఉందని,చదువులపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**కల్వకుర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :**

ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని కంటి సంబంధ బాధితులు తరలివచ్చారు. బాధితులకు ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 8 మందికి కంటి ఆపరేషన్లు అవసరంగా గుర్తించారు. 11 మందికి కంటి అద్దాల అవసరమన్నారు. మిగతా వారికి ఎలాంటి కంటి సమస్యలు లేవని గుర్తించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య మాట్లాడుతూ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆంజనేయులు, గణేష్,వంశీ, వార్డ్ మెంబర్ సల్వాది కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సల్వా శేఖర్, సల్వాది చిన్నబాలయ్య, పాతర్ల లింగమ్మ, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న ఎం బాలాజీ

**అచ్చంపేట జనవరి 22 (ప్రజా జ్యోతి)**

ఐ.ఎస్.ఓ గుర్తింపు పొంది ఎన్నో జాతీయ రికార్డులను సొంతం చేసుకున్న అతిపెద్ద సాహిత్య సాంస్కృతిక వేదిక శ్రీ శ్రీ కళావేదిక వారు విజయవాడలో నిర్వహించిన జాతీయ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో నల్లమలకు చెందిన మండికారి బాలాజీ జాతీయ ప్రతిభా పురస్కారం గురువారం అందుకున్నారు. శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మెన్ కత్తిమండ ప్రతాప్ ,జాతీయ ఛైర్మెన్ శ్రీమతి ఈశ్వరీ భూషణం , కవిసార్వభౌముడు శ్రీనాథుడి కుటుంబసభ్యుడు కావూరి శ్రీనివాస శర్మ , భక్త రామదాసుగా పిలువబడే కంచర్ల గోపన్న వారసులు కంచర్ల శ్రీనివాసరావు , ఏనుగు లక్ష్మణ కవి వారసులు ఏనుగు శివరామ ప్రసాదుల చేతుల మీదుగా నల్లమల్ల ముద్దుబిడ్డ మండికారి బాలాజీ ఈ పురస్కారంఅందుకున్నారు. తెలుగులు భాష, తెలుగు సంస్కృతి , తెలుగు వైభవం పట్ల చేస్తున్న కృషికి ఇచ్చిన ఈ పురస్కారంతో మరింత బాధ్యత పెరిగిందని పురస్కార గ్రహీత మండికారి బాలాజీ తెలిపారు. ప్రతి సందర్భాన్ని ఉపయోగించుకొని తెలుగు సాహిత్యంపై కార్యక్రమాలు నిర్వహిస్తామని మండికారి బాలాజీ స్పష్టం చేశారు. ఈ పురస్కారం అందజేసిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్కి జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఈశ్వరీ భూషణంలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాగా మండికారి బాలాజీ జాతీయ ప్రతిభా పురస్కారం రావడం ద్వారా నల్లమల్ల ప్రాంత వాసులు బాలాజీకి అభినందనలు తెలిపారు




# ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తా.

## ఇంచార్జి యం పి డి ఓ ఏ.అంజయ్య.

**మునిపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వము ఇస్తున్న పథకాలను అర్హులైన ప్రజలకు పారదర్శకంగా అందిస్తానని ఇంచార్జి యం పి డి ఓ ఏ.అంజయ్య స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రాజాజ్యోతి తో ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కృషిచేస్తానని తెలిపారు.ఇప్పటి వరకు వట్టిపల్లి మండలములో విధులు నిర్వహించిన ఆయన ప్రస్తుతం మునిపల్లి మండల ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టటం జరిగిందని అన్నారు.పంచాయతీ కార్యదర్శి లు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీ లలో సక్రమంగా విధులు నిర్వహించాలని అన్నారు.పారిశద్ధ్యం,త్రాగునీరు,పంచాయతీల రికార్డులను ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,అధికారులకు జవాబు ధారగా ఉంచాలని సూచించారు.మండల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలు అమలు,నిధుల సద్వినియోగం కై ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వము నుండి గ్రామ పంచాయతీ లకు నిధులు కూడా విడుదలవుతున్నాయి .నిధులను గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి





**కొల్లాపూర్ జనవరి 22 ప్రజా జ్యోతి**

మొలచింతలపల్లి పాఠశాలలను ఆకస్మిక విజిట్ చేసిన మండల విద్యాధికారి పి ఎస్ లో ఉన్న విద్యార్థి విద్యార్థుల యొక్క పర్ఫామెన్స్ ను 5,3 వ తరగతి విద్యార్థులను పరిశీలించడమైనది ఎంఈఓ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇచ్చారు మూడో తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష కు మాదిరి ప్రశ్నలతో చేయిస్తూ పరీక్షకు సిద్ధము చేయాలని అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థులకు వంట చేసిన క్యాబేజీ ఆలుగడ్డ తో కూడినటువంటి కర్రీ విద్యార్థులు తింటూ ఉన్నా విద్యార్థులను భోజనము కరి ఏ విధంగా ఉందని విద్యార్థులను ఎంఈఓ అడిగి తెలుసుకున్న రు. వారమునకు ఎన్నిసార్లు గుడ్లు పెడుతున్నారు అంటే విద్యార్థులు మూడుసార్లు అని కర్రీ అన్నము చాలా బాగుంటుందని సమాధానం ఇచ్చారు. అటు తరువాత జెడ్ పీ హ ఎస్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఉపాధ్యాయులరిజిస్టర్స్ విద్యార్థుల రిజిస్టర్లు పరిశీలించారు.ఎఫ్1ఎఫ్2ఎఫ్3 ఎస్ ఏ 1 మార్కులను పరిశీలించారు టీచింగ్ నోట్స్, పదవ తరగతి విద్యార్థుల సెలబస్ పూర్తి అయినదా లేదా అని ఉపాధ్యాయుల సమక్షంలో అడగనైనది. ఎస్ ఎస్ సి పరీక్షలో మీరందరూ కూడా తప్పనిసరిగా పాస్ కావడానికి సంబంధించిన ప్రణాళికను మీరు సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించనైనది. ఆ పాఠశాల ఉపాధ్యాయులతో మీరు ఏర్పాటు చేయించి, ఎస్ ఎస్ సి విద్యార్థులను 100% పాస్ అయ్యే కార్యాచరణ ప్రతి ఒక్క సబ్జెక్టు సంబంధించిన వాళ్ళు తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల విధి నిర్వహణలో అలసత్వం కూడియునందున అక్కడి హెడ్మాస్టర్ కొన్ని రికార్డ్స్ చూపించ లేనందున ఆయనకు శోకస్ నోటీసులు ఇష్యూ చేయనైనది. వంట వారి వద్ద వెళ్లి అక్కడ వండిన వాటిని పరిశీలించి,సూచి శు భ్రతతో కూడిన నాణ్య మైన వేడివేడిగా అందించాలని సూచించనైనది వారితోపాటు ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు ఉన్నారు

## జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు

### సరస్వతి మాతా పూజకు ముఖ్యఅతిథిగా మైసూర్ పీఠాధిపతి వంశీ కృష్ణ గణపతి

**మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్?లో వసంత పంచమి (సరస్వతి దేవత పూజ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం, 2026 జనవరి 23న నిర్వహించనుండగా, సరస్వతి మాతా పూజకు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు వంశీ కృష్ణ గణపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఎస్జీఎస్ వేద నిధి అకాడమీ డైరెక్టర్?గా, అవధూత దత్త పీఠానికి అనుబంధంగా సేవలందిస్తున్న వంశీ కృష్ణ గణపతి, మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తిగా విస్తృత గుర్తింపు పొందారని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.విద్య, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువల సమన్వయమే లక్ష్యంగా ఈ వసంత పంచవటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కె.ఎస్. రవికుమార్ తెలిపారు. విద్యార్థుల్లో జ్ఞానార్జన పట్ల ఆసక్తి పెంపొందించడం, భారతీయ సంప్రదాయాలు--సంస్కృతి ప్రాధాన్యతను అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.సరస్వతి దేవత ఆశీస్సులతో



విద్యార్థులు విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.

## తాను ఆచరించి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు.

**మునిపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయ వృత్తి అంటేనే ప్రత్యేకం.ఏదైతే తాను ఇతరులకు చెప్తాడో ,చెప్పింది ఆచరించి చూపిస్తా డో అప్పుడే వారికి వృత్తికి సార్థకత ఉంటుంది.అలాంటిదే ఇక్కడ ఆచరణలో పెట్టి చూపిస్తున్నాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు.వివరాల్లోకి వెళ్తే మునిపల్లి మండలములో నీ బుస్సారెడ్డి రెడ్డి గ్రామములోగల ప్రభుత్వ ప్రాథమికోన్నతపాఠశాలలో యస్ జి టి గా విధులు నిర్వహిస్తున్నారు. మధు అనే ఉపాధ్యాయుడు.ఈ నేపథ్యంలో తన పిల్లలను కూడా ఇదే పాఠశాలలో 4,5,వ తరగతులు చదివిస్తున్నాడు.గత రెండు సంవత్సరాలుగా ఇక్కడే విద్యానీర్పిస్తున్నాడు.పేద బడుగు బలహీనవర్గాల పిల్లలతో సమానంగా మా పిల్లలకు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా చేస్తేనే ప్రజలకు ఆదర్శంగా ఉంటామ నేది. ఈ ఉపాధ్యాయుని కోరిక, ఈయన ఆదర్శాపరమైన ఆలోచనకు మండల యం ఇ ఓ భీమ్ సింగ్ గురువారం రోజున పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుడు మధును అభినందించారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా ,స్ఫూర్తిగానిలుస్తున్నారని కొనియాడారు.



# విద్యతోనే భవిష్యత్తు

## కేర్ టేకర్,వార్డెన్ ,శ్రీ దేవి.

**మునిపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి):**



విద్యార్థులకు రేపటి మంచి భవిషత్తు విద్యతోనే సాధ్యమని మెడల్ స్కూల్ బాలికల వసతిగృహం కేర్ టేకర్, వార్డెన్, శ్రీ దేవి స్పష్టం చేశారు.తమ వసతి గృహములో 118 మంది విద్యార్థులకుఅడ్మిషన్స్ పర్మిషన్స్ కు గాను 100 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి సౌకర్యాల కల్పనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నాణ్యమైన విద్యా,భోజనము,పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కు లు ఎన్నో అవకాశాలున్నాయని వివరించారు.తల్లి దండ్రులు కూడా పిల్లలు శ్రద్ధగా చదువుకో నేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శ్రీ దేవి తో పాటు ఉపాధ్యాయులు కూడా మాట్లాడారు. తమ పిల్లలు సెల్ ఫోన్లకు,చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.బాల ,బాలికలు,అందరు కూడ పాఠశాలకు రెగ్యులర్ గా రావాలని, శ్రద్ధగా చదువుకో వాలని సూచిస్తున్నారు.

## పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలోని ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ (రైతు గుర్తింపు విశిష్టత నెంబర్) తప్పనిసరి

**- వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్**



**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 22:**

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా ప్రతి రైతు తన ఆధార్ తో పట్టా పాస్ బుక్ అనుసంధానం చేయబడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్కీములను వినియోగించుకొనుటకు దోహదపడుతుంది. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ స్కీముల లబ్ధి పొందుటకు ఈ రైతు విశిష్టత నెంబర్ అనేది ప్రాముఖ్యం అగును. కావున ప్రతి ఒక్క రైతు మీ దగ్గరలో ఉన్న మీసేవ ద్వారా కానీ, వ్యవసాయ శాఖ ద్వారా గాని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు

**నాగర్ కర్నూల్ : 22 జనవరిప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి నేడు(శుక్రవారం)వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అధికారులుగురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం09:00 గంటలకు అమృత్ 2.0 పథకం ద్వారా 3.24 కోట్ల రూపాయలతో నాగర్ కర్నూల్ చెరువుసుందరీకరణ పనులకు చెరువువద్దు శంకుస్థాపనచేసి పనులను ప్రారంభిస్తారు, 10:00 గంటలకుతాడూరు మండలంలోని భలాన్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఒంగోల్ జాతి పశుబల ప్రదర్శన పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారు.11:30 గంటలకు మెడికల్ కళాశాలలో కొత్తగామంజూరైన అయిన 650 పడకల జిల్లా ఆసుపత్రిపనులను ప్రారంభిస్తారు. సాయంత్రం 04:30 కిపట్టణంలోని 6,22 వార్డుల్లో నగరాభివృద్ధి పథకం కింద నిర్మించిన వివిధ సీసీ రోడ్లను,డ్రైనేజ్ లను ప్రారంభిస్తారు.పట్టణ ప్రజలు,ప్రజా ప్రతి నిధులు,మాజీ ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ కోసం గళమెత్తిన ఉద్యోగులు

## – యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో భారీ నిరసన ర్యాలీ




**మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో మహబూబ్?నగర్ జిల్లా బ్యాంకు ఉద్యోగులు ఐదు రోజుల బ్యాంకింగ్ పని దినాల అమలును డిమాండ్ చేస్తూ గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. న్యూ టౌన్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు జరిగిన ఈ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులకు చెందిన 300 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను ఘాటుగా వ్యక్తం చేశారు.ప్రధానంగా ఐ.బీ.ఏ ఇప్పటికే అంగీకరించిన ఐదు రోజుల పని దినాల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా పరిశీలనలోకి తీసుకొని, తక్షణమే అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో పని భారం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగుల శారీరక–మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఐదు రోజుల పని విధానం అవసరమని వక్తలు స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో ఎస్‌బీఐకి చెందిన జగన్, నరేష్, వెంకటేశ్వర్లు, కెనరా బ్యాంక్ నుంచి తిరుమలరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి జెట్టి రాజేష్?తో పాటు అనేక మంది బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. “ఐదు రోజుల బ్యాంకింగ్?తోనే సమర్థవంతమైన సేవలు అందించగలం” అని నినాదాలు చేస్తూ ఉద్యోగులు ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు.ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. క్రమశిక్షణతో, ప్రశాంతంగా నిర్వహించిన ఈ నిరసన ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం





## –రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్: జనవరి 22ప్రజా జ్యోతి**

కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం కొల్లాపూర్ పట్టణంలోని రాజు గారి కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి కొల్లాపూర్ పట్టణ పరిధిలోని మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసి పట్టణంలోని 153 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 47,15,000 విలువగల చెక్? అందచేసి,రాష్ట్ర ప్రభుత్వం తరఫున మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలోమహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఉచితబస్సు ప్రయాణం పథకంకల్పించినట్లగుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను మహిళాభివృద్ధికి ఇస్తుందని మహిళలు గ్రామాల్లో పట్టణాల్లో పిల్లల చదువులు,ఫంక్షన్ ల పేరుతో దుబార ఖర్చులు తగ్గించుకొని ఆర్థికంగా బడపడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి విద్యాభివృద్ధి చెందాలని,మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, సోలార్? పవర్? ప్లాంట్?లు, పెట్రోల్? బంక్?, మహిళలకు వడ్డీ లేని ఋణాలు,అద్దెకు బస్సులు అందిస్తుందని,మహిళలకు నైపుణ్య శిక్షణ,సమావేశ నిర్వహణ కోసం ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికాబోతున్నదని,మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి,పేదరికాన్ని తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలందిస్తోందన్నారు.ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉందని,ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం,చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడమని,వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారం లేకుండా కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారన్నారు. రుణాలను కిరాణా దుకాణాలు,పాడి పరిశ్రమ, పశుపోషణ,వ్యవసాయ కార్యకలాపాలు,
హస్తకళలు,కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తారని,దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీతోమహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొంది,నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలతో జిల్లాలోని మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి దిశగా సాధిస్తున్నారని,మహిళలు వ్యాపార రంగాల్లో రాణించేలా ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 300 కోట్ల రూపాయల రుణాలను అందించడంజరిగిందని,కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఏడు కోట్ల రూపాయలను మహిళలకు రుణాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, మెప్మా అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### సర్పంచ్ రాయి కంటి బిక్షపతి



**కల్వకుర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :**

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ రాయికంటి బిక్షపతి అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలోని 14వ వార్డులో కొత్తగా నల్ల పైప్ లైన్ వేసి ప్రజలకు తాగునీరు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డుల్లో ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామ ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ,కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మల్లి ఖార్జున పల్లి పాఠశాలను సందర్శించిన యం ఇ ఓ.



**మునిపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండలములో నీ మల్లి ఖార్జున పల్లి పాఠశాలను మండల యం ఇ ఓ భీమ్ సింగ్ తనికి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశా లలో లలో విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రమాణాలను పరిశీలించారు.తరగతుల వారి గా లెక్కలు,తెలుగు,ఆంగ్లము,తదితర నేర్చుకుంటున్న ప్రతిభను,ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని ఆయన అభినం దించారు.చద వటం,రా యటం,విధానాన్ని పరిశీలించారు.విద్యా ప్రమాణాల మెరుగు దలపై సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు పాఠశాలకు రెగ్యులర్ గా రావాలని విద్యార్థులు పాఠశాలకు రోజు వచ్చి మంచి విద్యా బుద్దులు నేర్చుకోవాలని భవిషత్తు బాగుంటుందని తల్లి దండ్రులకు,విద్యార్థులకు సూచించారు.

## ఇసుక అక్రమ రవాణా ..5 హిట్యాచ్ 1 టిప్పర్ సీజ్ .

**జనవరి 22 /2026/ప్రజాజ్యోతి**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అడ్డుకుని నదిలో ఉన్న 5 హిటాచి, 1ట్రిపర్ ను సీజ్ చేసినట్లు మండల తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు, గురువారం మండల పరిధిలోని గుదేబల్లూరు, ముడుమల్ శివరులో కృష్ణ నదిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నారు అనే సమాచారము మేరకు మండల తహసీల్దార్ మరియు రెవెన్యు అదికారులు ఆ ప్రాంతనికి వెల్లి పరిశీలించగా అక్కడ పట్టపగలే నడుస్తున్న హిటాచలను, ట్రిప్పరను సీజ్ చేసి పోలీస్ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా కృష్ణా నదిలో అక్రమంగా ఇసుక తరలించిన ఎడల వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

